

## ఆర్టీసీ కార్మికుల నిర్లక్ష్యంపై హెచ్చరిక

**మధిర, ఏప్రిల్ 23 రాజముద్ర న్యూస్:**

మధిర ఆర్టీసీ డిపో వద్ద జరిగిన సమ్మెకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొండపాటి రమేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవికుమార్, యగంళ ఆనందరావు మద్దతు తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా పరిష్కరించకపోవడం వల్లే ఆందోళనకు దారి తీసిందని వారు విమర్శించారు. తక్షణమే సమస్యలు పరిష్కరించకపోతే సకల జనుల ఆందోళన తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కాంగ్రెస్ సేవకే అవకాశం వేడుక



- దేవరాజు సేవలకు గుర్తింపు కోసం విజ్ఞప్తి
- మున్సిపాలిటీలో అవకాశం కోరుతున్న సీనియర్ నేత
- పార్టీ నిర్ణయంపై ఆసక్తి

**అశ్వారావుపేట, ఏప్రిల్ 23 రాజముద్ర న్యూస్:**

అశ్వారావుపేట స్థానిక పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జల్లిపల్లి దేవరాజు పార్టీ అభివృద్ధి కోసం అనేక సంవత్సరాలుగా నిరంతరం కృషి చేస్తూ ముందుకు సాగుతున్నారు. పార్టీ జెండాను మోస్తూ ప్రతి ఎన్నికలోనూ, ప్రతి కార్యక్రమం లోనూ చురుకుగా పాల్గొంటూ వచ్చారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో తన వంతు కృషి చేశానని, ముఖ్యంగా ఐదవ వార్డు గెలుపులో ప్రత్యేక పాత్ర పోషించానని ఆయన పేర్కొన్నారు. పార్టీ విజయానికి అంకితభావంతో పనిచేశానని, ఇక మున్సిపాలిటీ పాలనలో కూడా సేవ చేసే అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడిగా కొనసాగుతానని, అవకాశం కల్పిస్తే మరింత సమర్థంగా ప్రజాసేవ చేస్తానని దేవరాజు తెలిపారు. పార్టీ పట్ల తన నిబద్ధతను గుర్తించి తగిన ప్రాధాన్యత కల్పించాలని ఆయన వేడుకుంటున్నారు.ఇప్పటికైనా పార్టీ నాయకత్వం తన అనుభవం, సేవలను పరిగణలోకి తీసుకుని అవకాశం ఇస్తుందా లేదా అన్నది వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

## హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు



**బోనకల్, ఏప్రిల్ 23 రాజముద్ర న్యూస్:**

బోనకల్‌లో మాట్లాడిన బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్ రాజు, పి.సి. ఘోష్ కమిషన్‌పై హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి చెంపపెట్టు లాంటిదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని, కేసీఆర్, హరీశ్ రావు ప్రతిష్ట దెబ్బతీసే ప్రయత్నం చేసిందని విమర్శించారు. అబద్ధాలపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని ఆరోపించారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## దేవాలయ మహోత్సవంలో పాల్గొన్న మెచ్చా నాగేశ్వరరావు



- వివాహ వేడుకలో ఆశీర్వాదం
- పార్టీ శ్రేణుల హాజరు

**అశ్వారావుపేట, ఏప్రిల్ 23 రాజముద్ర న్యూస్:**

అశ్వారావుపేట మండలంలోని నారాయణపురం గ్రామంలో శ్రీ కోదండ రామ, శ్రీ రామసహిత సత్యనారాయణ స్వామి వారి దేవాలయంలో జరిగిన ధ్వజస్తంభ విగ్రహ పునఃప్రతిష్టా మహోత్సవంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు.అలాగే గుమ్మడవల్లి గ్రామంలో మేకల వెంకట ముత్యం కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ రెండు కార్యక్రమాల్లో ఆయన స్థానికులతో మమేకమై శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జుజ్జూరి వెంకన్నబాబు, నియోజవర్గ సీనియర్ నాయకులు మందపాటి రాజమోహన్ రెడ్డి, యువ సీనియర్ నాయకులు గొడవర్తి వెంకటేశ్వరరావు, వి పూజ, సున్నం నాగమణి, చందా లక్ష్మీ నర్సయ్య, కుమారస్వామి, సురేష్, అమీర్ తదితర నాయకులు పాల్గొన్నారు.





# "సగర"ఉప్పర కుల గురువు శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి

## వేడుకలలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్ :**శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి సందర్భంగా " సగర "ఉప్పర సంఘం జగద్గిరిగుట్ట వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షికి పూలమాల సమర్పించి, పూజా కార్యక్రమంలో పాల్గొని ఘన నివాళులర్పించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా సగర యువజన సంఘం నాయకులు శ్రీ భగీరథ శోభాయాత్ర బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలు ఒంటి కాలిపై తపస్సు చేసి, సమస్త జీవకోటికి ప్రాణాధారమైన గంగను దివి నుండి భువికి తీసుకు వచ్చిన రాజ మహర్షి, సగర (ఉప్పర) కుల గురువు శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. భగీరథ మహర్షి జయంతి వేడుకలలో పాల్గొనడం ఆనందంగా గర్వంగా ఉంది అని గాంధీ అన్నారు.. మీ సగర ఉప్పర సంఘానికి అన్నివేళలలో నేను అందుబాటులో ఉంటాను. అని సగర సంఘం కు నా వంతు కృషి చేస్తానని, మీయొక్క సమస్యల పరిష్కారానికి నేను కృషి చేస్తానని, నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, సగర సంగమ అధ్యక్షులు వేముల సుదర్శన్ సగర, ప్రధాన కార్యదర్శి ఎమ్మెస్ భీమయ్య, కోశాధికారి వెంకటరమణ సగర, స్టీరింగ్ కమిటీ సభ్యులు ఏం రాములు సగర, కేపీ రాములు సగర, మహిళా సంఘం అధ్యక్షురాలు లక్ష్మీ సగర, ప్రధాన కార్యదర్శి జ్యోతి సగర, లావణ్య సగర, మంజుల సగర, శాంత సగర, ప్రజల సంఘం నాయకులు సుమన్ సగర, కిషోర్ సగర, చంద్రమోహన్ సగర, స్టీరింగ్ కమిటీ పెద్దలు గౌరవ సలహాదారులు, కార్యవర్గ సభ్యులు మహిళా సంఘం కార్యవర్గ సభ్యురాలు. యువజన సంఘం కార్యవర్గ సభ్యులు అందరూ భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు



జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**సూర్యాపేట,రాజముద్ర న్యూస్:** అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు వచ్చేలా చూడాల్సిన బాధ్యత జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ పై ఉందని,అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్ కార్డు త్వరలో అందజేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం తన చాంబర్లో జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ పరిచయ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే గురుతర బాధ్యత పత్రికలు, చానళ్లపై ఉందని, అలాంటి విధులు నిర్వహించే జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డులు అర్హత ఉన్న వారికి అందాలని, ఆ విధంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈనెల 24వ తేదీ శుక్రవారం సాయంత్రం లోగా దరఖాస్తు చేయని పాత్రికేయులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో దరఖాస్తు చేయాలని కలెక్టర్ సూచించారు. నూతనంగా ఎంపికైన అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాస రావు,వజ్జే వీరయ్య, షేక్ సైదా,కోల నాగేశ్వరరావు,ఎండి.ఖలీల్ అహ్మద్, డాక్టర్ బంటు కృష్ణ, రెబ్బ విజయకుమార్, శంకరమంచి రవీందర్ శర్మ, బత్తుల మల్లికార్జున్, బుక్క ఉపేందర్ లకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువ సమర్పించారు. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుచరిత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ దర్శనం మల్లేశం, జిల్లా పౌర సంబంధాల అధికారి వల్లోజి శ్రీనివాసరావు ఉన్నారు.



## ఆర్టీసీలో తాత్కాలికంగా కండక్టర్, డ్రైవర్ ఉద్యోగాల భర్తీ

**మేడిపల్లి, రాజముద్ర న్యూస్:** ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో తాత్కాలిక ప్రాతిపదికన కండక్టర్, డ్రైవర్ ఉద్యోగాల భర్తీకి అవకాశముందని చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో గురువారం ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ కల్పించే తాత్కాలిక ఉద్యోగాల భర్తీని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని సూచించారు. కండక్టర్ పోస్టులకు రోజుకు రూ.800 వేతనం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పోస్టులకు ఎస్.ఎస్.సి అర్హత కలిగి ఉండాలని, డ్రైవర్ పోస్టులకు రోజుకు రూ.1500 వేతనం ఇవ్వబడుతుందన్నారు. అభ్యర్థులు కనీసం 18 నెలల చెల్లుబాటు గల హెవీ వెహికల్(ప్యాసింజర్)డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. కండక్టర్ అభ్యర్థులు ఎస్.ఎస్.సీ. మెమో, ఆధార్ కార్డు, డ్రైవర్ అభ్యర్థులు డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు సమర్పించి చెంగిచెర్ల డిపోలో సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవితను 7893088433 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## అన్నారం పి హెచ్ సి లో హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రారంభం

**రామారెడ్డి రాజముద్ర న్యూస్:** రామారెడ్డి మండలం అన్నారం గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ గురువారం రోజున హెచ్ పి వి వ్యాక్సిన్ గ్రామ సర్పంచ్ లతా శ్రీనివాస్ ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణుమాధవ్, సి హెచ్ ఓ వెంకటేశ్వరరావు, ఆసుపత్రి సిబ్బంది, గ్రామపంచాయతీ సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



